క్లుప్తంగా

సమగ్ర రీ సర్వే పూర్తి

పమిడిముక్కల: గ్రామంలో సమగ్ర రీ–సర్వే పూర్తయిందని, ఆర్‌ఓఆర్ ముసాయిదా తయారు చేసినట్లు మండల సర్వేయర్ బీఎస్‌పీ మణికుమార్ తెలిపారు. అగినపర్రు సచివాలయంలో బుధవారం జరిగిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం మీ భూమి–మా హామీ సమగ్ర రీ–సర్వే గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ముసాయిదా వివరాలు గ్రామసభలో చదివి విన్పించారు. అభ్యంతరాలుంటే సచివాలయం, తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించి పరిష్కరించుకోవాలని మణికుమార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట మణిరాజు, రీసర్వే డీటీ కొడాలి యేసుపాదం, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కినేని సతీష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్ పాల్గొన్నారు.

కమిషనర్‌కు సత్కారం

గుడివాడ టౌన్: గుడివాడ మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యంను వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ పట్టణ విభాగం నాయకులు బుధవారం సత్కరించారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించామని ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్ అన్నారు. పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ కమిషనర్‌కు తమ సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. ఎస్సీ సెల్ కార్యదర్శి మామిళ్ల ఎలీషా, నాని, సీహెచ్ జోషి, 21వ వార్డు ఇన్‌చార్జి నరేంద్ర పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



గుడివాడ టౌన్: ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్–2024 పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి పతకాలు సాధించినట్లు డాక్టర్ కేకేఆర్స్ గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. బుధవారం పతకాలు సాధించిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ మచిలీపట్నంలో జరిగిన ఈ పోటీల్లో 11 సంవత్సరాల బాలికల కటా విభాగంలో జి.నిదర్శిణి ద్వితీయ స్థానం, 8 సంవత్సరాల బాలికల విభాగంలో వై. కీర్తి ప్రథమ స్థానం, సీహెచ్. భావగ్న తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విజేతలను, కోచ్ ఎన్. వెంకటేశ్వరరావును ప్రిన్సిపాల్స్ సత్యారామ్, జ్యోతి, జబ్రీనా అభినందించారు.

ల్యామినేషన్ చార్టుల అందజేత

కలిదిండి: గుడిపాటి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శోభనాద్రిరావు సంస్థ తరపున డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాలకు ప్రయోగశాలలో విద్యార్థులకు ఉపయోగపడే ల్యామినేషన్ చార్టులను బుధవారం అందజేశారు. ఇరు కళాశాలల సిబ్బంది శోభనాద్రిరావు సన్మానించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లపరాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



విలేజ్ హెల్త్‌క్లినిక్ ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని కల్వపూడి అగ్రహారంలో బుధవారం ఎమ్మెల్యే కొడాలి నాని పర్యటించారు. గ్రామ పొలిమేరల్లో ఎమ్మెల్యేకు వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే ర్యాలీగా గ్రామంలో పర్యటించారు. దారి పొడవునా గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తూ ఆయన పర్యటన సాగించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద రూ.23.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలల్లో వసతుల మెరుగు, పోర్టుల అభివృద్ధి, హార్బర్ల నిర్మాణం, మెడికల్ కళాశాలల ఏర్పాటు చేస్తుంటే ఇవి ప్రతిపక్షాలకు కనిపించకపోవడం వారి అవివేకమన్నారు. 2020–21 వార్షిక సంవత్సరం ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో చేయాల్సిన అభివృద్ధి పనులను 2019లోనే గత టీడీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకుండా చేసిందన్నారు. వారు ముందస్తుగా చేసిన పనుల బిల్లులను కోర్టు ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చెలిచాల్సి రావడం, కరోనా ఇబ్బందుల కారణంగానే రాష్ట్రంలో రోడ్ల సమస్య కొంత ఉందన్నారు. మలి విడత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా ఆరు నెలల్లో రోడ్ల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఒక్క హార్బర్‌ను కూడా నిర్మించలేకపోయారన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నాలుగు వేలకోట్లతో తొమ్మిది హార్బర్లు నిర్మితమవుతున్నాయన్నారు. 175 నియోజకవర్గాల్లో అభ్యర్థులను పెట్టి సీఎం జగన్ సిద్ధం అని దూసుకెళ్తుంటే 175 స్థానాల్లో అభ్యర్థులను నిలపలేని ప్రతిపక్షాలు సిద్ధమే అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలన్నీ కట్టకట్టుకుని వచ్చినా రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, సర్పంచ్ పోటూరి వెంకటేశ్వరమ్మ, పర్నాస సర్పంచ్ గొర్ల రాజేష్, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పాలేటి చంటి, కొంకితల ఆంజనేయప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, ఎంపీటీసీ సభ్యుడు అంగడాల శ్రీరామాంజనేయులు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏలేటి ఆంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు పోటూరి శ్రీమన్నారాయణ, దండమూడి ప్రభాకరరావు, గంటా సురేష్, కారే పానకాలు, జోసఫ్, ఆర్‌కె, రేమల్లి నీలాకాంత్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

కనుమూరు(పామర్రు): పేదల సంక్షేమమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని కనుమూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాలనే ఒక గొప్ప ఆలోచనతో సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. వైద్య రంగంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి ప్రతిఒక్కరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను 99శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. రానున్న కాలంలో మనం అందరం కలిసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు యార్లగడ్డ పావని, పీ రత్నకుమారి, నాయకులు యార్లగడ్డ రవీంద్రబాబు, కొడాలి సురేష్, కుంపటి నాగరాజు, అంబేద్కర్, ఆంజనేయులు, రాయవరపు రాజశేఖర్ పాల్గొన్నారు.

మాట తప్పని నైజం జగన్‌కే సొంతం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జయమంగళ, పక్కన ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: మాట ఇస్తే మడం తిప్పని నైజం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఎన్నికల ప్రచార భాగంగా మూడో రోజు బుధవారం సున్నంపూడి, పోతుమర్రు, దుంపలకోడుదిబ్బా గ్రామాల్లో పర్యటించి ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తాడినాడ, సున్నంపూడి, పోతుమర్రు, చినతాడినాడ, దుంపలకోడుదిబ్బా గ్రామాల్లో ప్రధాన సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. పల్లెల్లో ఉన్న ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌తోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో మీ ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, రాష్ట్ర నాయకులు ముంగర నరసింహారావు, సయ్యపురాజు గుర్రాజు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, మాజీ ఏఎంసీ చైర్మన్లు అయినాల బ్రహ్మాజీ, నీలపాల వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పాము రవికుమార్ పాల్గొన్నారు.

అడపా బాబ్జి అందరివాడు

ఎమ్మెల్యే కొడాలి నాని



బాబ్జీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: కులం, మతం, పార్టీలకు అతీతంగా ప్రజల మనసుల్లో చోటుచేసుకున్న నాయకుడు అడపా వెంకట రమణ(బాబ్జి) అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం స్థానిక ఏజీకే హైస్కూల్ సెంటర్‌లో బాబ్జీ యువసేన నాయకుడు అద్దేపల్లి పురుషోత్తం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడపా బాబ్జీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు సార్లు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికై అన్ని ప్రాంతాల ప్రజల మనసుల్లో స్థానం ఏర్పరచుకున్న నాయకుడు బాబ్జీ అని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న కాలంలో తెలుగుదేశం అధికారంలో ఉండగా బాబ్జీని అవిశ్వాస తీర్మానం ద్వారా పదవి నుంచి తొలగించాలని తమ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లను కొనుగోలు చేసి బాబ్జీని దించేందుకు సిద్ధపడగా తాను రూ. 2 కోట్లు ఖర్చు చేసి అవిశ్వాస తీర్మానానికి కౌన్సిలర్లను సిద్ధం చేశానన్నారు. ఓటింగ్ జరగా అడపా బాబ్జీకి అనుకూలంగా ఊహించిన దానికన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయన్నారు. తెలుగుదేశానికి చెందిన కొందరు బాబ్జీకి ఓటు వేసి ఆయన నాయకత్వాన్ని బలపరిచారంటే బాబ్జీ గొప్పదనాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాబ్జీ కుమార్తె అడపా శ్రావణి, అడపా పండు, పాలేటి చంటి, గొర్ల శ్రీను, మెరుగుమాల కాళీ, రాంబాబు, అడబాల అప్పారావు, పి బెనర్జీ, అలంకార్ శేఖర్, సుంకర ప్రసాదు, అడపా హర్ష, వి. దినేష్, పలువురు మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కాపుసంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



ముదినేపల్లి రూరల్: స్థానిక బీసీ బాలుర హాస్టల్ పదో తరగతి విద్యార్థులకు బుధవారం దాతలు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్థానిక కూరగాయల వ్యాపారి కోన వసంతరావు, పవన్, స్రవంతి హాస్టల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తోపాటు స్వీట్లు అందించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి హాస్టల్‌కు మంచిపేరు తీసుకురావాలని దాతలు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ పి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి

తోట్లవల్లూరు: మహా శివరాత్రి ఉత్సవాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తోట్లవల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఐలూరులో గల శ్రీగంగా పార్వతీ సమేత శ్రీరామేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వచ్చే నెల 8న జరగనున్న శివరాత్రి ఏర్పాట్లపై బుధవారం సమీక్ష సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీస్, మెడికల్, ఆర్టీసీ, ఫైర్, ఫిషరీస్, ట్రాన్స్‌కో, సెబ్ తదితర శాఖల అధికారులతో జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి సమీక్ష నిర్వహించారు. శివరాత్రి రోజు ఐలూరు వద్ద కృష్ణానదికి పుణ్యస్నానాల కోసం సుమారు లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నదిలో నీరు లేనందున జల్లు స్నానాలు, మంచి నీరు, నీడ కోసం షామియానాలు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. తహసీల్దార్ ఎం. కుసుమకుమారి, ఎంపీడీఓ సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, ఎస్‌ఐ విశ్వనాథ్, ఆలయ చైర్మన్ సీహెచ్‌ఎస్‌ఎస్‌వీ ప్రసాద్, ఆలయ మేనేజర్ జయశ్రీ, కోఆప్షన్ సభ్యుడు షేక్ లతీఫ్, పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కుమార్ పాల్గొన్నారు.

బ్యాంకుల పథకాలపై అవగాహన ఉండాలి

గుడివాడ టౌన్(నందివాడ): బ్యాంకులు అనేక పథకాలు అమలు చేస్తుంటాయని వాటిపై ఖాతాదారులతో పాటు ప్రజలకు కూడా అవగాహన ఉండాలని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ వీఆర్‌కే సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం నందివాడ ఇండియన్ బ్యాంక్ కార్యాలయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించారు. పథకాల వివరాల బ్రోచర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్, ఇండియన్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ పృధ్వీ రాజ్, రాష్ట్ర సమన్వయకర్త వై.బాబూరావు, జిల్లా సమన్వయకర్త కె. శ్రీనివాసరావు, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కె. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మ జాతరను విజయవంతం చేయండి



జాతర రాట ముహూర్తంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

కైకలూరు: ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతరను విజయవంతం చేయాలని తహసీల్దార్ ఎస్.పోతురాజు సూచించారు. వచ్చే నెల 11 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న పెద్దింట్లమ్మ జాతర పురస్కరించుకుని ఆలయం వద్ద ఈఓ కందుల వేణుగోపాలరావు అధ్యక్షతన సన్నాహక సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఆలయ ఈఓ మాట్లాడుతూ గురువారం 10 గంటలకు అమ్మవారి హుండీల లెక్కింపు ఉంటుందన్నారు.

జాతర రాట ముహూర్తం

జాతర పనులకు రాట ముహూర్త పనులను పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద బుధవారం చేపట్టారు. ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు శ్యామ్ ఫణికుమార్, వడ్డీలు వెల్ఫేర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడ్డీ కొట్లు అందజేత



అయ్యంకిలో బడ్డీ కొట్టును అందజేస్తున్న సర్పంచ్, నాయకులు



కారకంపాడులో బడ్డీకొట్టుని అందజేస్తున్న సర్పంచ్, నాయకులు

అయ్యంకి(మొవ్వ): పేదలకు ఆర్థిక ప్రగతినే చేకూర్చేందుకు వైఎస్సార్ సీపీ ముందు వరసలో ఉంటుందని అయ్యంకి గ్రామ సర్పంచ్ నాగనబోయిన సునీల్ పేర్కొన్నారు. ఇటీవల మొవ్వ మండలం అయ్యంకి సచివాలయ పరిధిలోని అయ్యంకి, కారకంపాడు గ్రామాల్లో పర్యటించిన పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయ పరిధిలో ఇద్దరు మహిళలకు ఎమ్మెల్యే సుమారు రూ.20 వేల సొంత ఖర్చుతో రెండు బడ్డీ కొట్లను అందజేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ సునీల్, నాయకులు రాజులపాటి మురళీ, మండల యూత్ కన్వీనర్ కొలుసు నరిసింహ యాదవ్ అయ్యంకి గ్రామానికి చెందిన పెదపూడి జయమ్మకు, కారకంపాడు గ్రామానికి చెందిన బీమనబోయిన వెంకటేశ్వరమ్మకు బడ్డీ కొట్లను బుధవారం అందజేశారు.

సంక్షిప్త వార్తలు

నేడు సీసీ రోడ్లు ప్రారంభం

ముదినేపల్లి రూరల్: మండలంలోని సంఘర్షణపురం, పెనుమల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) గురువారం ప్రారంభిస్తారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు తెలిపారు. ఎమ్మెల్యే నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద యాత్ర సంఘర్షణపురం, పెనుమల్లి, గురజ గ్రామాల్లో గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి జరుగుతుందని పేర్కొన్నారు.

చురుగ్గా డ్రెయిన్ నిర్మాణం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదపాలపర్రు దళితవాడలో సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలతో ఈ డ్రెయిన్ పనులు చేస్తున్నట్లు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య తెలిపారు. ఎస్సీవాడలో ఇప్పటివరకు డ్రెయిన్ లేకపోవడంతో మురుగునీరు పోయే మార్గం లేక స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ చొరవతో నిధులు మంజూరు కాగా డ్రెయిన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తోట్లవల్లూరు: పామర్రు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.శ్రీదేవి పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. మండలంలోని 1 నుంచి 38 వరకు గల పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించారు. తహసీల్దార్ కుసుమ కుమారి, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, పీఆర్ ఏఈఈ రాఘవరావు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

గుడివాడ టౌన్: మాతృభాషా దినోత్సవం బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా సమితి అధ్యక్షుడు డీఆర్‌బీ ప్రసాదును ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు సత్కరించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు వ్యక్తిగత కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాతృభాష యొక్క ఆవశ్యకతపై వక్తలు ప్రసంగించారు. సయ్యద్ గఫార్, స్టేడియం కమిటీ డైరెక్టర్ వల్లభనేని వర ప్రసాద్, మాజీ కౌన్సిలర్ లింగం ప్రసాద్, బొగ్గారపు తిరుపతయ్య పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. డైట్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆంజనేయులును సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు ఎం.శివరామకృష్ణ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

తోట్లవల్లూరు: అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన మండలంలోని దేవరపల్లిలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన నరేష్‌బాబు వద్ద 35 మద్యం బాటిళ్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పి.విశ్వనాథ్ తెలిపారు.

పరీక్షల కిట్ల పంపిణీ

మండవల్లి: కానుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు విష్ణుమూర్తుల శ్రీను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలిమెట్ల డేవిడ్‌రాజు, పగిళ్ల నాగఫణి, హెచ్‌ఎం వై మాధవ్ కుమార్, శ్యామ్‌మాస్టారు, భాగ్యకుమారి, శివ టీచర్, కుసుమకుమారి, మూర్తి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం

గుడివాడ టౌన్: ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం అందించే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష అనే పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం పట్టణంలోని 6వ వార్డు ఎన్టీఆర్ కాలనీ–02 సచివాలయం, 24వ వార్డు నెహ్రూ చౌక్ సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2 వైద్య పరీక్షలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జోగా సూర్య ప్రకాశరావు, వీరిశెట్టి నరసింహరావు, ఎం.శ్రీనివాసచక్రవర్తి, సచివాలయాల ఇన్‌చార్జి దుడ్డు చిన్నా, వైద్యులు డాక్టర్ తేజస్విని, డాక్టర్ సుమా చౌదరి, డాక్టర్ కృష్ణగిరీష్, డాక్టర్ గంగరాజు, డాక్టర్ కెజియా రాణి, డాక్టర్ వహీల, డాక్టర్ సత్యన్నారాయణ, డాక్టర్ జీవీ రమణ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

కలిదిండి: వెంకటాపురం గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ పి.ప్రభాకర్‌రావు బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను, పిల్లల వర్క్ బుక్స్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయుడు బాలాజీ పాల్గొన్నారు.

25 వరకు దరఖాస్తుల స్వీకరణ

మండవల్లి: మండలంలోని వలంటీర్ల పోస్టులకు ఈ నెల 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఇన్‌చార్జి ఎంపీడీఓ బి.ఆనందబాబు బుధవారం పేర్కొన్నారు. చింతపాడు–2, కొవ్వాడలంక–1, లోకుమూడి–1, గన్నవరం–1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఆ గ్రామానికి చెందిన వారై ఉండి, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించినవారు అర్హులని పేర్కొన్నారు.

ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేయడమే లక్ష్యం

ఎమ్మెల్యే డీఎన్నార్



తాడినాడలో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి బుధవారం ప్రారంభించారు. తాడినాడ పంచాయతీ పరిధిలోని సున్నంపూడి గ్రామంలో రూ.20 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, పోతుమర్రు గ్రామంలో రూ.43.60 లక్షల నిధులతో నిర్మితమైన గ్రామ సచివాలయ భవనం, రూ. 5 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించారు. దుంపలకోడుదిబ్బా గ్రామంలో రూ.1.21 కోట్ల నిధులతో (రూ.66 లక్షలు జల్‌జీవన్ మిషన్, రూ.30 లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం, రూ.25 లక్షలు డీఎంఫ్) నిర్మాణం పూర్తి చేసుకున్న మంచినీటి రక్షిత పథకాన్ని ప్రారంభించారు. అభివృద్ధికి సహకరించిన నంబూరి సత్యనారాయణరాజు, నంబూరి హరికృష్ణంరాజు, రామకృష్ణంరాజు, సాగి చిన్నబ్బాయిరాజు, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణిలను ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ అభినందించారు. ఈ సందర్భంగా కొందరు యువకులు వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, నాయకులు ముంగర నరసింహారావు, సయ్యపురాజు గుర్రాజు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు చిన్నబ్బాయి రాజు, తాడినాడ సర్పంచ్ తాడి శ్రీనివాసరావు, పోతుమర్రు సర్పంచ్ గొర్ల వరలక్ష్మి పాల్గొన్నారు.